## క్లుప్తంగా

### నేటి నుంచి ఉత్సవాలు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం గ్రామ శివారులోని మూసీనది ఏటి ఒడ్డున ఉన్న గంగదేవమ్మ ఆలయ ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. బుధ, గురు వారాలలో రెండు రోజుల పాటు ఉత్సవాలు జరుగనున్నాయి. మొదటి రోజు గణపతి పూజ, యాగశాల ప్రవేశం, దీక్షధారణ, రుద్రాభిషేకం, జలాధివాసం, యంత్రస్థాపన, పూర్ణాహుతి, శాంతి కల్యాణం, బోనాలు, గంగతెప్ప కార్యక్రమాలు జరుగుతాయి. గురువారం రెండో రోజు బలిహరణ కార్యక్రమాలు జరుగుతాయని ముదిరాజ్ సంఘం, గంగదేవమ్మ ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు.

### నిఖిల్‌రెడ్డి విగ్రహావిష్కరణ



విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న జగదీష్‌రెడ్డి

సూర్యాపేట : బీఆర్‌ఎస్ నాయకుడు వెన్న రవితేజరెడ్డి తమ్ముడు వెన్న నిఖిల్ రెడ్డి చిన్న వయసులో రోడ్డు ప్రమాదంలో మరణించడం బాధాకరమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. మంగళవారం వెన్న నిఖిల్ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా కాసరబాద్ సమీపంలోని వారి వ్యవసాయ క్షేత్రంలో ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు నిమ్మల శ్రీనివాస్ గౌడ్, గండూరి ప్రకాష్, ఆకుల లవకుశ, ఉప్పల ఆనంద్, మొరిశెట్టి శ్రీనివాస్, జీడి భిక్షం, నెమ్మాది భిక్షం, సవరాల సత్యనారాయణ, తహెర్ పాషా, బూర బాలసైదులు, వల్దాసు జాని, బత్తుల జాని, వెన్న సతీష్ రెడ్డి, మాధవి, తదితరులు పాల్గొన్నారు.

### స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం



ఆర్థికసాయం చేస్తున్న తోటి స్నేహితులు

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని చీదెళ్ల గ్రామానికి చెందిన దేశగాని వెంకటేశ్వర్లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మంగళవారం మృతుడి కుటుంబానికి స్నేహితులు, మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2003-04 విద్యా సంవత్సరం పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు మృతుడి భార్య మహేశ్వరికి రూ.12వేల నగదుతోపాటు క్వింటా బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఆపదలో ఉన్న స్నేహితుల కుటుంబానికి అండగా నిలవడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో తోటి స్నేహితులు కిన్నెర బాలక్రిష్ణ, మహ్మద్ జాన్, సముద్రాల కిషోర్, పేరూరి పురుషోత్తం, రంగినేని శ్రావణ్, శ్రీలక్ష్మి, చంద్రకళ, సంధ్య, సైదులు, జానయ్య తదితరులు పాల్గొన్నారు.

### బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడిగా లక్ష్మణ్



అర్వపల్లి: బహుజన సమాజ్‌పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షుడిగా తిమ్మాపురం గ్రామానికి చెందిన చెరుకుపల్లి లక్ష్మణ్ నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం ఆయనను జిల్లా అధ్యక్షుడు బుడిగ మల్లేష్ యాదవ్ నియమించారు. బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు మంద ప్రభాకర్, రాష్ట్ర కార్యదర్శి దయాకర్, జిల్లా అధ్యక్షుడు మల్లేష్‌యాదవ్, ఇన్‌చార్జ్ ఎర్ర రాంబాబు నియామకపత్రాన్ని అందజేశారు. కాగా లక్ష్మణ్ ఇప్పటికే మండల అధ్యక్షుడిగా, నియోజకవర్గ ఇన్‌చార్జ్ గా పనిచేశారు. తన నియామకానికి కృషి చేసిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

### నూతన కమిటీ ఎన్నిక



ఎన్నికైన కమిటీ సభ్యులు

నాగారం : మండల పరిధిలోని పసునూర్‌లో డాక్టర్ బీఆర్ అంబేదక్కర్, బాబూ జగ్జీవన్ రామ్‌ల విగ్రహాల ప్రారంభోత్సవ కమిటీని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కళామండలి అధ్యక్షుడు మల్లేపాక అనిల్‌కుమార్ మాదిగ ఆధ్వర్యంలో మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా పత్తేపురం శోభన్‌బాబు, ప్రధాన కార్యదర్శిగా పంది శ్రీను, ఉపాధ్యక్షులుగా నరాల అశోక్, గోవర్ధన్, మల్లేపాక కృష్ణ, దశరథ, కోశాధికారిగా మాల్లేపాక సుధాకర్, సహాయ కార్యదర్శులుగా మల్లేపాక గణేష్, నరాల నరేష్, గోపి, రాకీ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మల్లేపాక రవీందర్, నరాల వీరయ్య, కోటేష్, కిషోర్, సుధాకర్, దుర్గయ్య, ఎల్లయ్య, శంబయ్య తదితరులు పాల్గొన్నారు.

### సీపీఎస్ ఉద్యోగుల నిరసన

కోదాడ : ఏప్రిల్ 1 నుంచి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న యూనిఫైడ్ పెన్షన్ స్కీంను వ్యతిరేకిస్తూ సీపీఎస్ ఉద్యోగులు మంగళవారం కోదాడలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో బడుగుల సైదులు, సిరంగి ఏడుకొండలు, కరుణాకర్, జబ్బార్, ఎల్లయ్య, జానకిరామ్ పాల్గొన్నారు.

# అన్నివర్గాల సంక్షేమమే ధ్యేయం



భానుపురి : లబ్ధిదారులకు సన్నబియ్యం అందిస్తున్న సర్వోత్తమ్‌రెడ్డి, వేణారెడ్డి



భానుపురి : 48వ వార్డులో లబ్ధిదారులకు సన్నబియ్యం అందిస్తున్న పటేల్ రమేష్‌రెడ్డి



తిరుమలగిరి : సన్న బియ్యం పథకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

తిరుమలగిరి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తోందని తుంగతుర్తి శాసన సభ్యుడు మందుల సామేల్ అన్నారు. మంగళవారం తిరుమలగిరిలో సన్న బియ్యం పథకాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఎల్సోజు చామంతినరేష్, పార్టీ మండల అధ్యక్షుడు వై.నరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ జెమ్మిలాల్, పీఏసీఎస్ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్, తహసీల్దార్ హరిప్రసాద్, ఎంపీడీఓ లాజరస్, మున్సిపల్ కమిషనర్ యాదగిరి పాల్గొన్నారు.

**త్వరలో అర్హులందరికీ రేషన్‌కార్డులు**

అర్వపల్లి : అర్హులైన ప్రతి ఒక్కరికి త్వరలో రేషన్ కార్డులు రానున్నాయని ఎమ్మెల్యే మందుల సామేల్ చెప్పారు. అర్వపల్లిలోని రేషన్ దుకాణంలో మంగళవారం సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించిన అనంతరం జరిగిన సభలో మాట్లాడారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్‌పర్సన్ చామంతి, పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకుడు గుడిపల్లి మధుకర్‌రెడ్డి, యూత్‌కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు వేల్పుల రమేష్, ఏఎంసీ డైరెక్టర్లు బైరబోయిన సైదులు, జలేందర్, ఎంపీడీఓ గోపి, నాయబ్ తహసీల్దార్ సీహెచ్. యాదగిరి, బైరబోయిన మహరాజు, నర్సింగ వెంకటేశ్వర్లుగౌడ్ పాల్గొన్నారు.

**ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

సన్నబియ్యం పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపాక సత్యం కోరారు. రామన్నగూడెం గ్రామంలో మంగళవారం సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రమావత్ లాలూనాయక్, భీముడు, దోరేపల్లి సాయి, కె. అంజయ్య, లక్ష్మణ్, రాములు, రేషన్ డీలర్, సిబ్బంది పాల్గొన్నారు.

తుంగతుర్తి : బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మంగళవారం వెలుగుపల్లి గ్రామంలో సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, టీపీసీసీ సభ్యుడు గుడిపాటి నర్సయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, తహసీల్దార్ దయానందం, ఎంపీడీఓ శేషుకుమార్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



తుంగతుర్తి : వెలుగుపల్లిలో సన్నబియ్యం పథకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సామేల్

**పేదల ఆకలి తీర్చేందుకే సన్న బియ్యం**

నాగారం : పేదల ఆకలి తీర్చేందుకే రాష్ట్ర ప్రభుత్వం సన్నబియ్యం పథకాన్ని తీసుకొచ్చిందని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మంగళవారం ఫణిగిరి గ్రామంలోని రేషన్‌షాపులో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఎల్సోజు చామంతి, పీఏసీఎస్ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్, తహసీల్దార్ బ్రహ్మయ్య, ఎంపీడీఓ కె.మారయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తొడుసు లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

**పేదల కడుపు నింపడం కోసమే..**

మద్దిరాల : పేదల కడుపు నింపడం కోసమే సీఎం రేవంత్‌రెడ్డి సన్న బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రేషన్ షాపులో సన్నబియ్యం పంపిణీని ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. కార్యక్రమంలో రాష్ట్ర రైతు కమిషన్ సభ్యుడు, డీసీసీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి, వైస్ చైర్మన్ వెంకన్న, పచ్చిపాల సుమతి వెంకన్న, మార్త కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

**చరిత్రలో నిలిచిపోయేలా..**

నూతనకల్ : సన్నబియ్యం పంపిణీ చరిత్రలో నిలిచిపోయే పథకం అని ఎమ్మెల్యే సామేల్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో రాష్ట్ర రైతు సంక్షేమ సంఘం కమిటీ సభ్యుడు చెవిటి వెంకన్న యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి, వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, పీఏసీఎస్ చైర్మన్ నాగం జయసుధ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి, తహసీల్దార్ ఎం.శ్రీనివాసరావు, ఎంపీడీఓ సునీత పాల్గొన్నారు.

**సన్నబియ్యం పంపిణీతో పేదలకు మేలు**

భానుపురి : కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడంతో పేదలకు మేలు జరుగుతుందని ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని ఏడో వార్డులో లబ్ధిదారులకు సన్నబియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అంజద్ అలీ, దామోదర్ రెడ్డి, కుంభం రాజేందర్, నాగరాజు, శబరి, మకట్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ ప్రజాపాలనకు నిదర్శనం**

రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ కాంగ్రెస్ ప్రజాపాలనకు నిదర్శనమని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. మంగళవారం 48వ వార్డులో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ వెలుగు వెంకన్న, కాంగ్రెస్ జిల్లా నాయకులు ఊర రామ్మూర్తి యాదవ్, వల్లాస్ దేవేందర్, అరవింద రెడ్డి, నేరెళ్ల మధుగౌడ్, సాజిద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : నిరుపేదలకు సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. మంగళవారం అనాజీపురం గ్రామంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని దూపహాడ్ గ్రామాల్లో సన్నబియ్యం పథకాన్ని టీపీసీసీ కార్యదర్శి తూముల భుజంగరావు ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్లు మిడిమేలపు దామోదర్‌రెడ్డి, అడ్డి కేశవులు, తహసీల్దార్ లాలు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూముల సురేష్‌రావు, మాజీ జెడ్పీటీసీ పిన్నాని కోటేశ్వరరావు, చెన్ను విజయ్‌రెడ్డి పాల్గొన్నారు.

**సన్నబియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

ఆత్మకూర్(ఎస్) : సన్నబియ్యాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ శ్రీహరి కిషోర్ శర్మ అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో డీలర్లు పంపిణీ చేస్తున్న సన్నబియ్యాన్ని పరిశీలించారు.

చివ్వెంల : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం అందిస్తున్న సన్నబియ్యం పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూర్యాపేట ఆర్డీఓ వేణుమాధవ్ అన్నారు. మంగళవారం మండలం కేంద్రంలో పంపిణీ చేస్తున్న సన్నబియ్యంను పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ క్రిష్ణయ్య, ఆర్‌ఐలు శ్రీనివాస్, శ్రావణి, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.



పెన్‌పహాడ్ : అనాజీపురంలో సన్న బియ్యం పంపిణీని ప్రారంభిస్తున్న సర్వోత్తమ్‌రెడ్డి, వేణారెడ్డి



అర్వపల్లి : రామన్నగూడెంలో సన్నబియ్యం పథకాన్ని ప్రారంభిస్తున్న నాయకులు



చివ్వెంలలో సన్నబియ్యం పంపిణీని పరిశీలిస్తున్న ఆర్డీఓ వేణుమాధవ్

# వృథాగా తాగునీరు!



ట్యాప్ లీకేజీ వల్ల వృథాగా పోతున్న నీరు

తాళ్లగడ్డ : అసలే వేసవి కాలం కావడంతో సూర్యాపేట మున్సిపాలిటీలో నీటి ఎద్దడి నెలకొంది. వాడుకునేందుకే కాదు తాగునీరు కూడా సరిపోను లభ్యతలేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ తరుణంలో సూర్యాపేట పట్టణంలోని నిర్మలా హాస్పిటల్ రోడ్‌లో గల మున్సిపాలిటీ పెద్ద ట్యాంకు వద్ద ట్యాప్ లీకేజీ కారణంగా తాగునీరు నిరంతరం వృథా అవుతోంది. కొత్త ట్యాప్ బిగించి నీటి వృథాను అరికట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై మున్సిపల్ కమిషనర్‌ను వివరణ కోరగా ట్యాప్ మరమ్మతులు చేయిస్తామని తెలిపారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



వెలిశాలలో సమ్మేళనంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు, ఉపాధ్యాయులు

తిరుమలగిరి : వెలిశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000-2001 సంవత్సరంలో పదవ తరగతి చదువుతున్న పూర్వ విద్యార్థులు మంగళవారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకున్నారు. 24 సంవత్సరాల తరువాత కలుసుకున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు పాఠశాలలో గత జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఒకరినొకరు యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులను శాలువాలు, మెమొంటోలతో ఘనంగా సన్మానించారు. చనిపోయిన పూర్వ విద్యార్థుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.అశోక్‌రెడ్డి, ఉపాధ్యాయులు రామలింగయ్య, శ్రీను, రవీందర్, శ్రీనివాస్, పార్థసారథి, అనంతరెడ్డి, ఈశ్వరయ్య, పాపయ్య, సత్యనారాయణరెడ్డి, బండి యాదగిరి, ఆకుల రమేష్, పూర్వ విద్యార్థులు వెంకన్న, యాదగిరి, రమేష్, మల్లీశ్వరి, మంజుల, స్వరూప, ఇందిర, యాకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పార్కులో సౌకర్యాలు నిల్



తాళం వేసి ఉన్న మరుగుదొడ్డి



పనిచేయని ఫౌంటెయిన్

సూర్యాపేట అర్బన్ : పట్టణంలోని ఇందిరాపార్కులో వేసవిలో సేద తీరడానికి పట్టణవాసులు పెద్ద సంఖ్యలో వస్తుంటారు. అలాగే చిన్నపిల్లలు పార్కుకు వెళ్లి ఆటలాడుతుంటారు. మధ్యాహ్న భోజనం చేసే సమయంలో ఆటో డ్రైవర్లు, హమాలీలు, రోజువారి కూలీలు, తాపీ పనివారు ఇలా అందరూ వచ్చి పార్కులోనే భోజనం చేసి వెళ్తుంటారు. నిత్యం ఇలా జనాలు ఉండే పార్కులో కనీస సౌకర్యాలు లేవు. తాగునీటి సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పార్కులో సాయంత్రం వచ్చేవారికి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడానికి ఫౌంటెయిన్ ఏర్పాటు చేశారు. అది కూడా నిరుపయోగంగా ఉంది. పని చేయడం లేదు. పార్కులో ఉన్న మరుగుదొడ్లకు తాళాలు వేసి ఉంచుతున్నారు. దీంతో అవి కూడా ప్రజలకు ఉపయోగం లేకుండా ఉన్నాయి. ఇప్పటికైనా పార్కులోకి వచ్చే వారికోసం మంచినీటి వసతి కల్పించాలని, ఫౌంటెయిన్‌ను వినియోగంలోకి తేవాలని, అలాగే మరుగుదొడ్లను కూడా అందుబాటులోకి తీసుకురావాలని సూర్యాపేట ప్రజలు కోరుతున్నారు.

## నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలి

సూర్యాపేట అర్బన్ : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు, ఎస్ఎఫ్ఐ విద్యార్థి యూనియన్ నాయకులు, సీపీఎం కార్యకర్తల నిర్బంధాలను ఖండిస్తూ.. హెచ్‌సీయూ భూముల వేలంపాటను విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 2న అన్ని మండల, పట్టణ కేంద్రాల్లో జరిగే నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. హెచ్‌సీయూ భూముల రక్షణ కోసం సీపీఎం ఆధ్వర్యంలో హెచ్‌సీయూ గేటు ఎదుట మంగళవారం నిర్వహిస్తున్న ధర్నాకు వెళ్లకుండా ముందస్తుగా అరెస్టులు చేయడాన్ని ప్రజాస్వామ్యవాదులు వ్యతిరేకించాలని కోరారు. సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నాయకులు ములకలపల్లి రాములు, మట్టిపల్లి సైదులు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి, వెంకన్న పాల్గొన్నారు.

## ముందస్తు అరెస్టులు చేయడం సరికాదు



చివ్వెంల: పోలీసుల అదుపులో ఉన్న నాయకులు

సూర్యాపేట అర్బన్ : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన భూముల అమ్మకాన్ని నిరసిస్తూ ఆందోళన చేస్తున్న విద్యార్థులను అక్రమంగా అరెస్టులు చేయడాన్ని ఖండిస్తున్నట్లు సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం. రాంబాబు, నెమ్మాది వెంకటేశ్వర్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. భూములను అమ్మే చర్యలను మానుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

తిరుమలగిరి : ముందస్తు అరెస్టులు సరికాదని సీపీఎం సీనియర్ నాయకుడు కడెం లింగయ్య అన్నారు. ప్రభుత్వం హైదరాబాద్‌లో సెంట్రల్ యూనివర్సిటీ భూములను అక్రమంగా వేలం వేసి అమ్ముకోవాలని చూస్తోందని ఆరోపించారు. అరెస్టయిన వారిలో సీపీఎం సీనియర్ నాయకులు కడెం లింగయ్య, పానుగంటి శ్రీను, మిట్టపల్లి లక్ష్మి ఉన్నారు.

చివ్వెంల : హెసీయూ విద్యార్థులకు మద్దతు తెలుపుతున్న ప్రజా సంఘాల, యువజన సంఘాల నాయకులను మంగళవారం పోలీసులు మండల కేంద్రంలో ముందస్తుగా అరెస్ట్ చేశారు. అరెస్టయిన వారిలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొలిశెట్టి యాదగిరి రావు, తెలంగాణ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి అనంతుల మధు, భాష్పంగు సునీల్, సీఐటీయూ నాయకులు ఏర్పుల అమ్మయ్య ఉన్నారు.

అర్వపల్లి : హెచ్‌సీయూ భూముల ఆందోళన నేపథ్యంలో జాజిరెడ్డిగూడెం మండల సీపీఎం నాయకులను మంగళవారం పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో మండల కార్యదర్శి వజ్జె శ్రీనివాస్, శిగ వెంకన్న, కొమ్ము విజయ్, వజ్జె వినయ్, రామచంద్రు, పున్నయ్య, భద్రయ్య ఉన్నారు.

నాగారం : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను లాక్కోవద్దని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో చేపట్టిన ధర్నాకు వెళ్తున్న సీపీఎం నాయకులను పోలీసులు మంగళవారం ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో సీపీఎం నాగారం మండల కన్వీనర్ దేవరకొండ యాదగిరి, సీఐటీయూ మండల అధ్యక్షుడు వెంటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## ఢిల్లీకి తరలిన బీసీ సంఘం నాయకులు



ఢిల్లీలో తిరుమలగిరి బీసీ సంఘం నాయకులు

తిరుమలగిరి : ఢిల్లీలో మంగళవారం జరిగిన బీసీల పోరు గర్జన సభకు మండల బీసీ సంఘం నాయకులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తన్నీరు రాంప్రభు మాట్లాడారు. తెలంగాణలో విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లులను అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వంగరి బ్రహ్మం, కాసాను శ్యామ్‌యాదవ్, ఉద్దండుల యాదగిరి, సుంకరి కిరణ్, వేణుగౌడ్, రమేష్, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## 'ఉపాధి' వేతనాలు పెంచాలి

సూర్యాపేట అర్బన్ : ఉపాధి హామీ కూలీల వేతనాలను పెంచాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు అన్నారు. మంగళవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. పెరిగిన ధరలకు అనుగుణంగా ఉపాధి కూలీల కనీస వేతనాన్ని ఎనిమిది వందల రూపాయలకు పెంచాలని, పని దినాలను 200 రోజులకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పులుసు సత్యం, నల్లమేకల అంజయ్య, కొల్లూరి బాబు, లింగయ్య పాల్గొన్నారు.

## 5న జగ్జీవన్‌రామ్ భవనం ప్రారంభం



మాట్లాడుతున్న చిన్న శ్రీరాములు

తాళ్లగడ్డ : ఈ నెల 5న పట్టణంలోని డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ భవనాన్ని మాదిగ దండోరా ఉద్యమ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు భవన కమిటీ ప్రధాన కార్యదర్శి చింతలపాటి చిన్న శ్రీరాములు తెలిపారు. మంగళవారం పట్టణంలోని ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ అనుబంధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ములకలపల్లి రవి మాదిగ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ భవన నిర్మాణ ట్రెజరరీ వల్లపట్ల దయానంద మాదిగ, ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షుడు యాతాకుల రాజన్న మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు చింత వినయ్ బాబు మాదిగ, మాదిగ ఉద్యోగుల సమైక్య జిల్లా అధ్యక్షుడు వల్లపట్ల కృష్ణ మాదిగ పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన



అవగాహన కల్పిస్తున్న శ్రీవెంకటేశ్వర డిగ్రీ కళాశాల ఎన్‌సీసీ విద్యార్థులు

ఆత్మకూర్(ఎస్) : ప్రజలు ఆరోగ్యంగా ఉండడానికి పరిసరాల పరిశుభ్రత ముఖ్యమని జాతీయ సేవా సమితి ప్రోగ్రాం ఆఫీసర్ సింగు మధుసూదన్ అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ఎన్‌సీసీ ఆధ్వర్యంలో మంగళవారం మండల పరిధిలోని ఏనుబాముల గ్రామంలో ప్రత్యేక శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణతోపాటు గ్రామంలోని పలు వీధులలో చెత్తను శుభ్రపరిచారు. పరిసరాల పరిశుభ్రతపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జన సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు తగుళ్ల జనార్దన్ యాదవ్, నాగరాజు, శ్రీవల్లి, దీపిక, భాను, కరుణాకర్, సంధ్య, వలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## 'ఒకే దేశం – ఒకే ఎన్నిక'తో దేశానికి మేలు



మాట్లాడుతున్న మల్లెపాక సాయిబాబా

తుంగతుర్తి : ఒకే దేశం – ఒకే ఎన్నిక కార్యక్రమంతో దేశానికి ప్రయోజనం కలుగుతుందని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా అన్నారు. మంగళవారం వెంపటి గ్రామంలో ఒకేదేశం – ఒకే ఎన్నికపై నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. దేశ ప్రయోజనమే ప్రధాని మోదీ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కంచన నర్సింహారెడ్డి, గుండ్ల సత్యనారాయణ, సక్రు నాయక్, గుండగాని అంజయ్య, చేపూరి నాగరాజు, గుండగాని మల్లయ్య, అబ్బగాని ఎల్లయ్య, వడ్లకొండ వెంకన్న, చిర్ర దిలీప్, వడ్లకొండ భరత్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## భూములపై రాజకీయాలు తగవు

అర్వపల్లి : హెచ్‌సీయూ భూములపై బీజేపీ, బీఆర్ఎస్ రాజకీయాలు చేయడం తగదని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు డాక్టర్ బోయలపల్లి రేఖ అన్నారు. మంగళవారం అర్వపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. 400ఎకరాల భూమి హెచ్‌సీయూది కాదని సర్వేలో తేలినా రాజకీయ లబ్ధికోసం వివిధ పార్టీలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని చెప్పారు. ఆ భూమిని అభివృద్ధి చేయడానికి మాత్రమే ప్రభుత్వం పనులు ప్రారంభించిందని తెలిపారు. ప్రతిపక్షాలు ఎన్ని రాజకీయాలు చేసినా ప్రజలు వారి మాటలను నమ్మే స్థితిలో లేరని పేర్కొన్నారు.

## డ్రెయినేజీ పూడికతీత



పూడిక తీసిన తర్వాత డ్రెయినేజీ

సాక్షి ఎఫెక్ట్

సూర్యాపేట అర్బన్ : పట్టణ పరిధిలోని ఇందిరమ్మ కాలనీలో సమస్యలపై 'సమస్యల వలయంలో ఇందిరమ్మ కాలనీ' అనే శీర్షికన మంగళవారం సాక్షి దినపత్రికలో కథనం ప్రచురితమైంది. దీంతో మున్సిపల్ అధికారులు స్పందించారు. ఇందిరమ్మ కాలనీ ఫేస్ వన్‌లోని మురుగు కాలువల్లో ఉన్న డ్రెయినేజీల్లో పూడిక తొలగింపు పనులు చేయించారు.

## సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న నాయకులు

నాగారం : సీఎం సహాయనిధిని బాధితులు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ జిల్లా నాయకుడు పాశం యాదవరెడ్డి, జాజుల వీరయ్య అన్నా రు. నాగారంబంగ్లా గ్రామానికి చెందిన తొడుసు నాగమల్లు కుమారుడు తొడుసు మణికర్ ఇటీవల అనారోగ్యానికి గురికావడంతో ఆయనకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సహకారంతో మంజూరైన రూ. 60,000 సీఎంఆర్‌ఎఫ్ చెక్కును పంపిణీ చేశారు.

## కార్పెంటర్లు ఐక్యంగా ఉండాలి

కోదాడరూరల్ : కార్పెంటర్ కార్మికులు ఐక్యంగా ఉంటూ సంఘం అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోదాడ కార్పెంటర్ల సంఘం అధ్యక్షుడు రేపూరి సత్యనారాయణచారి అన్నారు. మంగళవారం పట్టణంలోని కార్పెంటర్ల సంఘం భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యవర్గ సమావేశంలో మాట్లాడారు. రాజస్థాన్, తదితర రాష్ట్రాల నుంచి వచ్చిన కార్మికులు తక్కువ రేటుకు పనులు చేస్తుండటంతో స్థానికంగా ఉండే కార్మికులు ఉపాధి కోల్పోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇతర రాష్ట్రాల కార్మికులను కూడా సంఘంలోకి తీసుకొని నిర్ణయించిన ధరలకే పనులు చేసేలా చర్యలు తీసుకుందామన్నారు.